WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

TJ99 అనుక్షణం జనం కోసం NEWS

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నవత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 87 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శుక్రవారం 7 ఆగస్టు 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## ఆధార్‌తో ఎరువుల కొనుగోలు ప్రక్రియ



- తెలంగాణ రైతులకు ప్రభుత్వం మరో గుడ్ న్యూస్..
- అకౌంట్లో డబ్బులు జమ..
- జొన్న రైతుల అకౌంట్లలో డబ్బులు జమ
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- దాదాపు 1.01 లక్షల మంది రైతులకు బదిలీ చేసినట్లు స్పష్టం

హైదరాబాద్

తెలంగాణలోని రైతులకు రేవంత్ సర్కార్ శుభవార్త అందించింది. జొన్న రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1.01 లక్షల మంది అకౌంట్లకు వీటిని నేరుగా బదిలీ చేసింది. వీరికి దాదాపు రూ.994 కోట్లు అందించినట్లు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జొన్నలు విక్రయించిన రైతులకు డబ్బులను విడుదల చేసింది. మద్దతు ధరకే రైతుల నుంచి ప్రభుత్వం జొన్నలు సేరిస్తోంది. రైతు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని తెలిపిన ప్రభుత్వం.. దేశానికి ఆదర్శంగా నిలిచేలా తెలంగాణలో జొన్న కొనుగోలు విధానాన్ని తీసుకొచ్చినట్లు స్పష్టం చేసింది. అయితే -



## డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్

- విశాఖపై ప్రపంచ దిగ్గజాల చూపు.. విశాఖపై పెరుగుతున్న పెట్టుబడిదారుల ఆసక్తి
- నైట్ ఫ్రాంక్ నివేదికలో ముంబయికి ప్రపంచ టాప్-15లో చోటు
- హైదరాబాద్‌కు భారీ ప్రాజెక్టుల వరుస.. విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల అవకాశాలు
- క్లౌడ్, ఏఐతో పెరుగుతున్న డిమాండ్.. భారత్‌కు బలపడుతున్న గ్లోబల్ గుర్తింపు

# పుంజుకున్న వరి సాగు

- రాష్ట్రంలో పెరుగుతోన్న వరి సాగు
- 70.15 శాతానికి చేరిన అన్ని పంటల మొత్తం సాగు విస్తీర్ణం
- ప్రభుత్వానికి నివేదిక అందజేసిన వ్యవసాయ శాఖ
- రుతుపవనాలు పుంజుకుని వర్షాలు పడటంతో మొన్నటివరకు వెలవెలబోయిన ప్రాజెక్టులు ప్రస్తుతం జలకళను సంతరించుకుంటున్నాయి



హైదరాబాద్

తెలంగాణలో వర్షాకాలంలో ప్రధాన పంట అయిన వరి సాగు క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుత వానకాల సీజన్‌లో ఈ పంట సాగు విస్తీర్ణం భారీగా పెరుగుతోంది. వ్యవసాయ శాఖ ప్రారంభంలో కరవు పరిస్థితుల అంచనాలతో సాగు తగ్గుతుందని భావించినప్పటికీ, ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు పెద్ద ఎత్తున వరి నాట్లు వేస్తునారు. బుధవారం నాటికి వరి సాగు 44.47 శాతానికి చేరుకుంది. గత ఏడాది ఇదే సమయానికి సాగు విస్తీర్ణం 29,22,348 ఎకరాలు ఉండగా, ప్రస్తుతం అది 29,32,884 ఎకరాలకు పెరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంటల మొత్తం సాగు విస్తీర్ణం 70.15 శాతానికి చేరింది. జూన్, జులై నెలల్లో వర్షపాతం లోపం ఉన్నప్పటికీ, ఈ నెలలో వర్షపాతం సగటు కంటే కొంచెం ఎక్కువగా నమోదైంది. అయితే తొమ్మిది జిల్లాలు, 230 మండలాల్లో ఇంకా వర్షపాతం లోపం కొనసాగుతోంది. ఈ పరిస్థితిపై వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. మొత్తం సీజనల్ లక్ష్యం 1,32,38,446 ఎకరాలు కాగా, ఇప్పటి వరకు 92,86,726 ఎకరాల్లో పంటలు వేశారు. సాధారణ విస్తీర్ణం 65,95,645 ఎకరాలు కాగా, వరి 29,32,884 ఎకరాల్లో సాగు చేశారు. అలాగే పప్పు ధాన్యాలు 5,64,288 ఎకరాల్లో, నూనె గింజలు 3,74,363

## రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' పథకం



- పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు పెరగనున్న డిమాండ్
- సీబీజీ ఉత్పత్తిని పది రెట్లు పెంచే లక్ష్యం
- సీబీజీకి ప్రభుత్వం మద్దతుతో స్థిర ధర
- కొత్త బయోగ్యాస్ ప్లాంట్లకు రూ.2 కోట్ల వరకు సాయం



## యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

- యూపీఐ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- వాయిస్ ఓటుతో చర్చ లేకుండానే బిల్లు పాస్
- యూపీఐపై ఛార్జీలకు చట్టపరమైన మార్గం
- ఎండీఆర్ మినహాయింపు నిబంధన తొలగింపు
- పెద్ద వ్యాపారులకే ఛార్జీలు వర్తించే అవకాశం

## రూ.3.25లక్షల కోట్లతో 114 రఫేల్ యుద్ధ విమానాలు

- డీల్‌పై భారత్‌కు ప్రపోజల్ పంపిన ఫ్రాన్స్- ఇక్కడే జెట్ల తయారీ!
- రూ. 3.25 లక్షల కోట్ల 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు ఫ్రాన్స్ ప్రతిపాదన
- మొత్తం 114లో 94 రఫేల్ జెట్లు భారత్‌లోనే తయారీ
- దేశీయ పారిశ్రామిక రంగానికి ఊతం

## తెల్లరేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారు

- ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా శ్రీకారం



## జేఈఈ తరహాలో నీట్

- నీట్‌లో పెన్, పేపర్ విధానానికి స్వస్తి
- ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత పరీక్షపై సమాలోచనలు : కేంద్రం
- నీట్-యూజీ ఆన్‌లైన్ విధానంలో నిర్వహణపై సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్
- నీట్ యూజీ పరీక్షల నిర్వహణలో సమూల మార్పులకు కేంద్రం సన్నాహాలు

# నీళ్లు.. నిధులు.. నియామకాలు!


### తెలంగాణలో మళ్లీ ఉద్యమం నాటి సెగలు!

- తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాల అంశాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ పోరు
- గోదావరి జలాల నుంచి ఢిల్లీ నిధులు, ఉద్యోగాల భర్తీ వరకు పరస్పర ఆరోపణలు, ప్రత్యారోపణలు
- తెలంగాణ సెంటిమెంట్‌ను కేంద్రంగా చేసుకుని ఇరు పార్టీలు ప్రజల్లో పైచేయి సాధించేందుకు వ్యూహాలు అమలు




హైదరాబాద్

'నీళ్లు'. కోటి ఎకరాలకు, లక్షలాది రైతులకు ప్రాణాధారమైన ఈ జలాలపైనే. ఇప్పుడు రాష్ట్రంలో మరోసారి పొలిటికల్ హీట్ పీక్స్‌కు చేరింది. గోదావరి, కృష్ణా నదీ జలాల సాక్షిగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మరోసారి జలయుద్ధం మొదలైంది. తెలంగాణ నీటి ప్రయోజనాలను సీఎం రేవంత్ రెడ్డి ఆంధ్రాకు తాకట్టు పెట్టారంటూ మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు గుప్పించారు. ఇంతకీ, గోదావరి బోర్డు మీటింగ్ అజెండాలో ఏముంది? తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై హరీష్‌రావు వాదన ఏంటి? దీనికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ ఇచ్చిన కౌంటర్ ఏంటి? తెలంగాణ నీటి హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టడానికి కారణం..



# పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించిన తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్







**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 6**

కొత్తూరు: ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ పోచమ్మ అమ్మవారికి, తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, హైమావతి, మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనంతో నైవేద్యం సమర్పించి, గ్రామ ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, హైమావతి, మాజి ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్, మాదారం శిరీష, పరంధాములు గౌడ్, మాదారం గణపతి నివేదిత, బంటారం మానస, మాదారం చంద్ర మహేష్ గౌడ్, మాదారం ఉమేష్ చంద్ర గౌడ్, అక్క మాధురి, తమ్ముళు కౌశిక్ గౌడ్, చేతన్ గౌడ్, బంటారం యశ్వంత్ గౌడ్, మాదారం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ సేవలకు ఘన నివాళి..



**జగద్గిరిగుట్టలో విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పూలమాలల అంజలి**

**తెలుగు జ్యోతి న్యూస్?జగద్గిరిగుట్ట: ఆగస్టు 6**

తెలంగాణ సిద్ధాంతకర్త, మహానేత ఆచార్య జయశంకర్ ఆశయాలను స్మరిస్తూ జగద్గిరిగుట్టలో విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. జగద్గిరిగుట్ట అవుట్‌పోస్ట్ వద్ద ఉన్న ఆచార్య జయశంకర్ విగ్రహానికి సంఘం సభ్యులందరూ కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ" నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది, మహనీయుని సేవలను సభ్యులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట విశ్వకర్మ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ప్రభు చారి, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ చారి, కార్యదర్శి శ్రీనివాస్ చారి, కోశాధికారి లక్కోజు శివ చారి, ప్రధాన కార్యదర్శి సత్తిబాబు, ప్రధాన సలహాదారు సాయికుమార్ చారి, కార్యవర్గ సభ్యులు చందు చారి, రాఘవేంద్ర చారి, శివకుమార్ చారి, శశికాంత్ చారి, రాంబాబు చారి తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కూన శ్రీశైలం గౌడ్



**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్: ఆగస్టు 6**

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అపురూప కాలనీలోని శ్రీ సాయిబాబా ఆలయాన్ని శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా వారి దర్శనం చేసుకుని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాయిబాబా ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదనంతరం బొబ్బ ప్రసాద్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం గౌడ్, స్థానికులతో ఆత్మీయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుబ్బల వెంకటరమణ, బొబ్బ ప్రసాద్, నాగ శిరోమణి, గోపాల్ రెడ్డి, కుంచె కృష్ణమూర్తి, మల్లేష్ గౌడ్, కొండలరావు, అంజిరెడ్డి, వినయ్ రెడ్డి, పాటిల్, వాణి, నాగలక్ష్మి, వనిత, రంగనాథ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు.



**తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక జులై 6** సంగారెడ్డి ప్రతినిధి ,డీ ప్రేమ్. సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింత ప్రభాకర్ గారి తనయుడు చింత సాయినాథ్, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రత్యేక ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ**

తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తిని కొనియాడుతూ ఆయన ఆశయాలను భావితరాలకు చాటి చెప్పాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, గోప్లారం డీ ప్రేమానందం, కౌన్సిలర్లు కొత్తపల్లి శ్రీకాంత్, దశరథ్ రెడ్డి, సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, బి ఆర్ ఎస్ నాయకులు విట్టల్, రామా గౌడ్, ఎర్రోళ్ల రవి, అజీమ్, వాజిద్, రవి, లతీఫ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఆగస్టు 8 శనివారం నిర్వహించే మాదిగ మహారాజుల బోనాల ఉత్సవాలకు ఆహ్వానించిన నాయకులు.



**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ ను ఆహ్వానించిన మాదిగ బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు.**

**తెలుగు జ్యోతి దినపత్రిక జులై 6 సంగారెడ్డి ప్రతినిధి డీ,ప్రేమ్.** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలో జులై 8న నిర్వహించబడే మాదిగ బోనాల మహారాజుల ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొనాలని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ వారి తనయుడు, బి ఆర్ ఎస్ నాయకులు చింత సాయినాథ్ ను కరపత్రమిచ్చి ఆహ్వానించారు. మాదిగ బోనాల ఉత్సవ ర్యాలీలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. వారు స్పందించి తప్పకుండా ఈ బోనాల ఉత్సవాల ర్యాలీలో పాల్గొంటారని హామీ ఇవ్వడం జరిగింది. బాధ్యతగా పాల్గొంటామని తెలియజేశారు. ఆహ్వానం పలికిన వారు, సంగారెడ్డి పట్టణ కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్, మాదిగ బోనాల ఉత్సవ కమిటీ నాయకులు కసిని శ్రీకాంత్, నాయకులు కొత్తపల్లి చక్రపాణి, బంగారు కృష్ణ, కసిని శ్రీకాంత్ తదితరులు పాల్గొని మాదిగ బోనాల ఉత్సవానికి పాల్గొనాలని కోరినారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న దుర్గారావుకు ఆర్థిక సాయం చేసిన ఎ శ్రీ వాసవి హెల్పింగ్ హాండ్స్




**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 6**

నిజం పేట సర్కిల్ ప్రగతి నగర్శ్రీ వాసవి హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ నీరుమళ్ళ వెంకటేష్ వారి మిత్రుల సహాయ సహకారాలతో, అనారోగ్యంతో బాధపడుతున్న దుర్గారావు లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స నిమిత్తం ?40,000/- విరాళంగా సేకరించి, వారి సతీమణి శ్రీమతి సూర్య కుమారి కి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో అనారోగ్యంగా ఉంటూ వారు చూపించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్నారని మా శ్రీ వాసవి హాండ్స్ ఫౌండేషన్ను ఆశ్రయించడంతో మేము మా మిత్రుల సహాయంతో మాకు తోచినంత ఆర్థిక సహాయ సహకారాలు అందించామని తెలిపారు. మా సంస్థ ద్వారా గతంలో కూడా ఎంతోమందికి ఎన్నో రకాలుగా ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో రాకేష్ గుప్త , నరేష్ శ్రీ వాసవి ఫౌండేషన్ హాండ్స్ సభ్యులు పాల్గొన్నారు. ఈ మహత్తర సేవా కార్యక్రమానికి ఆర్థికంగా మరియు నైతికంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీ వాసవి హెల్పింగ్ హాండ్స్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు. దుర్గారావు గారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని, తన కుటుంబంతో ఆనందంగా జీవించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము.

## మొగిలిగిద్ద జగన్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్



**నందిగామ, ఆగస్టు 6 (తెలుగు జ్యోతి న్యూస్):** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మొగిలిగిద్ద జగన్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొగిలిగిద్ద జగన్ గౌడ్‌ను పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ, మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతి పొదుపు సంఘం అధ్యక్షుడు బి వెంకటేష్ గౌడ్, వడ్డే రవి, బి శ్రీనివాస్ గౌడ్, బి చందు గౌడ్, బి శివ గౌడ్, బి శ్రీకాంత్ గౌడ్, మొగిలిగిద్ద మహేందర్ గౌడ్, ఇ పాండు, డెకరేషన్ శ్రీకాంత్, జగదీష్ గౌడ్, వినేయ గౌడ్, యోగేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొని మొగిలిగిద్ద జగన్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ బంగారమ్మ తల్లి బోనాల ఉత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.

**తెలుగు జ్యోతి న్యూస్ 6 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి,డీ ప్రేమ్**



సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదలలో శ్రీ బంగారమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బి ఆర్ స్ రాష్ట్ర నాయకులు ,(సీజీఆర్ ట్రస్ట్) చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. వారితోపాటు మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొత్తూరు మున్సిపాలిటీలో ఘనంగా పోచమ్మ బోనాల అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్న భక్తులు

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 6**

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో గురువారం పోచమ్మ బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవత పోచమ్మకు బోనాలు సమర్పించి తమ కుటుంబాల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఊరేగింపు సంప్రదాయబద్ధంగా సాగగా చిన్నారులు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పోతురాజుల విన్యాసాలు, డప్పు కళాకారుల ప్రదర్శనలు భక్తులను అలరించాయి. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నాయకులు





మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రతి ఒక్కరూ ఐక్యతతో జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. గ్రామ దేవత ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, రైతులకు మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహా గౌడ్, కమ్మరి జయమ్మ జనార్దన్ చారి, మాజీ ఎంపీటీసీలు జంగ గళ్ళ కృష్ణయ్య, బ్యాగరి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బండి కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, రాజు, రవి నాయక్, శివ చారి, శంకర్ రెడ్డి, వడ్ల బాలరాజ్, బండి శ్రావణ్, మేకల రాఘవేందర్, అనిల్, రమేష్‌తో పాటు గ్రామానికి చెందిన మహిళలు, యువకులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తు పాల్గొన్నారు.

# దూసకల్ గ్రామంలో దుమ్మురేపిన బోనాల జాతర






**ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**షాద్‌నగర్, ఆగస్టు 6 (తెలుగు జ్యోతి న్యూస్):**

ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని దూసకల్ గ్రామంలో పోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు జరిగిన ఈ మహోత్సవానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలతో కలిసి వేడుకల్లో పాల్గొని గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల చీరలు ధరించిన మహిళలు తలపై అందంగా అలంకరించిన బోనాలను మోసుకుంటూ భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. డప్పు వాయిద్యాల మోతలు, పోతురాజుల ఉత్సాహభరిత విన్యాసాలు, తొట్టేల ప్రదర్శనలు, మంగళ వాయిద్యాల నాదాలు, సంప్రదాయ కళారూపాలతో దూసకల్ గ్రామం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. గ్రామ వీధులన్నీ భక్తుల రద్దీతో కిటకిటలాడగా చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని బోనాల సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బోనాల పండుగకు విశిష్ట స్థానం ఉందన్నారు. అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల ఐకమత్యమే గ్రామాభివృద్ధికి బలమని, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మీయతకు, భక్తి విశ్వాసాలకు ప్రతీక అని అన్నారు. గ్రామాల్లో ఇలాంటి సంప్రదాయ ఉత్సవాలు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఇంటిపై ఉండాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్య ప్రదర్శనలు, జానపద కళారూపాలు, భక్తి గీతాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆలయ పరిసరాలు విద్యుత్ దీపాలంకరణతో శోభాయమానంగా కనిపించగా, గ్రామ యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు తాగునీరు, ప్రసాదాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, వార్డు సభ్యులు, యువ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలు నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం

**షాద్‌నగర్‌లో ఘనంగా తొలి జయంతి నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు**

**వై రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు**

**షాద్‌నగర్, ఆగస్టు 6 (తెలుగు జ్యోతి న్యూస్):**




తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి తొలి జయంతిని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. షాద్‌నగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కిషన్‌పేట మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి సాధారణ రైతు కుటుంబం నుంచి ఎదిగి ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ ప్రారంభ దశ నుంచే కేసీఆర్ నాయకత్వాన్ని విశ్వసించి బీఆర్ఎస్ బలోపేతానికి విశేష కృషి చేశారని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ ఉద్యమ స్ఫూర్తిని విస్తృతంగా చాటారని గుర్తు చేశారు. 2001లో నల్లబెల్లి జడ్పీటీసీగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన పెద్ది సుదర్శన్ రెడ్డి, అనంతరం తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సమర్థవంతంగా సేవలందించారని, 2018లో నర్సంపేట ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించి రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన సరళ జీవనం, ప్రజలతో మమేకమయ్యే స్వభావం, సేవాభావం ప్రతి రాజకీయ నాయకుడు ఆదర్శంగా తీసుకోవాల్సిన లక్షణాలని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలను ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని, ప్రజాసేవనే లక్ష్యంగా పనిచేయాలని వై రవీందర్ యాదవ్ తెలిపారు



ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి, పార్టీ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గౌస్ జానీ, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, జూపల్లి శంకర్, యుగంధర్, కానుగు అంతయ్య, శ్రీనివాస్ గౌడ్, నంద కిషోర్, చిన్న యాదగిరి, సర్పంచ్ జెట్ట కుమార్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ పట్వారీతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీజీసెట్‌లో పాతర్లపాడు కుమారి గార్లపాటి పుష్పలత ఘనత:మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో 251వ ర్యాంక్...

**బీటెక్,ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.ఎం లతో విద్యా ప్రస్థానం... భవిష్యత్తులో జడ్జి కావడమే లక్ష్యం!...**

**చింతకాని ఖమ్మం జిల్లా ఆగస్టు 06 తెలుగు జ్యోతి ప్రతినిధి:**



ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి పుష్పలత సీపీజీసెట్ ప్రవేశ పరీక్షలో ఎంఎల్ఐఎస్సి కోర్సు విభాగంలో 251వ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన పుష్పలత విద్యాభ్యాసంలో వరుస విజయాలు సాధిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈమె జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో బి.టెక్ (ఫస్ట్ క్లాస్), ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓయూ నుంచి ఎల్ఎల్‌బి (ఫస్ట్ క్లాస్) పూర్తి చేశారు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో అడ్వకేట్‌గా నమోదు చేసుకున్నారు. హైదరాబాద్ లోని మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు లో న్యాయ వాడిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. 'ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్' విభాగంలో ఎల్ఎల్ఎమ్ పట్టా పొందారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ "గ్రామీణ, సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు విద్య, ఉద్యోగాల ద్వారా మాత్రమే పేదరికం నుంచి బయటపడి అభివృద్ధి చెందగలరు. న్యాయశాస్త్రంలో డాక్టరేట్ పూర్తి చేయడంతో పాటు భవిష్యత్తులో న్యాయమూర్తి (జడ్జి) అయి సమాజానికి నిస్వార్థ సేవలు అందించడమే నా జీవిత ఆశయం" అని తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రతిభ కనబరుస్తున్న పుష్పలతను పాతర్లపాడు ఉప సర్పంచ్ దారెల్లి సురేష్ ,గ్రామస్థులు, బంధుమిత్రులు మరియు స్థానిక ప్రజలు ఘనంగా అభినందించారు.

## గిన్నిస్ రికార్డు సాధించిన కరాటే మాస్టర్లకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభినందనలు



**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్: ఆగస్టు 6**

ప్రపంచంలోనే అతిపెద్ద కరాటే ప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన కుత్బుల్లాపూర్‌కు చెందిన కరాటే మాస్టర్లను బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభినందించారు. ఈ ఏడాది ఏప్రిల్ 26న హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద కరాటే కటా డెమోనిస్ట్రేషన్ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ రాఘవేంద్ర కాలనీకి చెందిన ఫైటర్స్ షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు మాస్టర్ కాసర్ల కార్తీక్, మాస్టర్ సోనియా పాల్గొన్నారు. వారు 25 నిమిషాల పాటు నిరంతరాయంగా కటా ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పారు. గిన్నిస్ రికార్డు సాధించిన అనంతరం మాస్టర్ కాసర్ల కార్తీక్, మాస్టర్ సోనియా గురువారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటుతూ దేశానికి, రాష్ట్రానికి, నియోజకవర్గానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత తదితరులు పాల్గొన్నారు

## మెడ్చల్ అర్బన్ బీజేపీ అధ్యక్షుడిగా డి. గిరి వర్ధన్ రెడ్డికి ఘన అభినందనలు

**తెలుగు జ్యోతి న్యూస్ మేడ్చల్ : ఆగస్టు 6**

భారతీయ జనతా పార్టీ మెడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన డి. గిరి వర్ధన్ రెడ్డిని పలువురు బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. డి. గిరి వర్ధన్ రెడ్డి నాయకత్వంలో మెడ్చల్ అర్బన్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కావాలని, పార్టీని విజయపథంలో ముందుకు నడిపిస్తూ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమైన నాయకత్వాన్ని అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకురాలు ఝాన్సీ, మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమణి, రమేష్ వేముల, పులి బలరాం, నల్ల జై శంకర్ గౌడ్, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొని డి. గిరి వర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డి. గిరి వర్ధన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మెడ్చల్ అర్బన్ జిల్లాలో మరింత బలోపేతమై ప్రజల్లో విస్తృత ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఆయన పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని, పార్టీ మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు



# 'పేదల వైద్యుడి' అంతిమయాత్రలో పాల్గొని స్వయంగా పాడె మోసిన మందకృష్ణ మాదిగ...



### ప్రొద్దుటూరులో జనసంద్రమైన కట్టా వెంకటేశ్వర్లు అంతిమ వీడ్కోలు...

**చింతకాని ఖమ్మం జిల్లా ఆగస్టు 06 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు కట్ట వెంకటేశ్వర్లు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో అనారోగ్య కారణం చేత అకాల మరణం చెందడం జరిగింది. కట్ట వెంకటేశ్వర్లు ఆర్ఎంపి వైద్యులుగా ఎంఆర్పిఎస్ సానుభూతిపరులుగా పేదలకు తన వైద్య సేవలను అందిస్తూ పేదల వైద్యుడిగా పేరు మోశారు. అలాగే సామాజిక స్పృహతో ఎంఆర్పిఎస్ చేస్తున్న ఉద్యమాలకు ఆకర్షితుడై పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో మొదటి నుంచి నడుస్తూ ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల ఉద్యమానికి ఆర్థికంగా మండల కమిటీకి సహాయ సహకారాలు అందిస్తూ తన వంతు కృషి చేస్తున్నారు. తన వయసు రిత్యా అనారోగ్య పాలు కావడం, ఉద్యమానికి తన అకాల మరణం తీరని లోటు. కట్ట వెంకటేశ్వర్లు





మరణ వార్త తెలుసుకున్న మందకృష్ణ మాదిగ హుటా హుటిన తన ముఖ్యమైన కార్యక్రమాలను సైతం రద్దు చేసుకొని కట్టా వెంకటేశ్వర్ల అంతిమయాత్రలో పాల్గొని స్వయంగా కట్ట వెంకటేశ్వర్ల అంతిమయాత్ర ముగింపు వరకు స్వయంగా పాడమోసి, మట్టి కార్యక్రమం ముగిసే వరకు అక్కడే ఉండి తన ప్రగాఢ సానుభూతిని అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే కృష్ణ మాదిగ రాకతో ప్రొద్దుటూరు చుట్టుపక్కల గ్రామల ప్రజలు సైతం పాల్గొనడంతో ప్రొద్దుటూరు గ్రామం జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఇంతకాలం నా సహచరుడిగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరిస్తూ వచ్చిన కట్ట వెంకటేశ్వర్లు కుటుంబానికి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఇటువంటి సమయంలో వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటువంటి సమయంలో ఆ దేవుడు వారి కుటుంబ సభ్యులకు మనోధర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయిలో గల నాయకులు, కుటుంబ సభ్యులు, సానుభూతిపరులు శ్రేయోభిలాషులు వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో జైల్ భరో: ఆగస్టు 10న దేశవ్యాప్త పోరాటానికి సిఐటియు,రైతు,కార్మిక సంఘాల పిలుపు!...

**వత్సవాయి ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 06 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్. శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ బ్రిటీష్ పాలకులు తక్షణమే భారతదేశం వదిలి పొమ్మని జరిగిన సమరశీల పోరాటం క్విట్ ఇండియా ఉద్యమం, 1942 ఆగస్టు 8 నుండి ప్రారంభమైన ఈ ఉద్యమం బ్రిటిష్ వారు భారతదేశాన్ని వదిలి స్వాతంత్ర్యం ప్రకటించేలా ఒత్తిడి పెంచింది. అనేక మంది త్యాగాలతో 1947 ఆగస్ట్ 15న స్వాతంత్ర్యం సిద్ధించింది. ఈ ఉద్యమ స్ఫూర్తితో నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్ట్ 10న దేశ వ్యాప్తంగా జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు, జైల్ భరో నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ నేపథ్యంలో మన జిల్లాలో జరిగే నిరసన, జైల్ భరో కార్యక్రమాల్లో కార్మికులు, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, అన్ని తరగతుల ప్రజలు పాల్గొనాలని జూలై నెలలో మోడీ ప్రభుత్వానికి ముక్కుతాడు వేసిన విద్యార్థి. యువత ఉద్యమం మనకు స్ఫూర్తిదాయకం. అలాంటి ఉద్యమాల ద్వారానే ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టగలం. కార్మికులకు కనీస వేతనం అందని ద్రాక్షలా మారింది. తాము సృష్టిస్తున్న సంపదలో కార్మికులకు తగిన వాటా దక్కాలి. భార్యా, భర్త, ఇద్దరు పిల్లలు కలిగిన కార్మిక కుటుంబానికి నెలకు కనీసం రూ. 26 వేలు వేతనం ఇవ్వాలి. కార్మిక హక్కులను హరించివేస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేసేలా రూపొందించిన లేబర్ కోడ్లను రద్దు చేయాలి. పర్మినెంట్ పనుల్లో ఉన్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేయాలి. ఆరుగాలం కష్టపడి పండిస్తున్న రైతు పంటలకు వ్యవసాయ ఖర్చులు మరియు ధరల కమీషన్ నిర్ణయించిన విధంగా సమగ్ర వ్యవసాయ ఖర్చుకు మరో 50% అదనంగా కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలి. కానీ మోడీ ప్రభుత్వం రైతులను దగా చేస్తూ చాలా తక్కువ ధరలను నిర్ణయిస్తోంది. మన రాష్ట్రంలో వరి కొనుగోలు ప్రధానంగా గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకే పరిమితమైంది. శనగలు, మొక్కజొన్న పంటల కొనుగోళ్లు కూడా చాలా పరిమితంగా ఉన్నాయి. మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మార్పులు తెచ్చి విబిజి రామ్(జి) పథకంగా మార్చి వ్యవసాయ కార్మికుల పొట్టగొట్టింది. కేంద్రం తన బాధ్యతల నుండి తప్పుకుని ఈ పథకాన్ని రాష్ట్రాలకు గుదిబండగా మార్చింది. వ్యవసాయ కార్మికులకు పని గ్యారంటీ లేకుండా పోయింది. కౌలు రైతు పంట రుణాలు అందించడానికి పాలకొల్లు చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని రైతుల ఆత్మహత్యలు పెరిగాయని వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి రాము కౌలురైతు సంఘం మండల కార్యదర్శి టి.రమేష్, సిఐటియు నాయకులకు కె.కొండయ్య కే.పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి మాదిగ బోనాల ఉత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి.





### మాదిగ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సంగారెడ్డిలో మాదిగ బోనాల నిర్వహణ.

**తెలుగు జ్యోతి దినపత్రిక 6 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి, డీ ప్రేమ్.**

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో మొట్టమొదటిసారిగా మాదిగ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం బోనాల ఉత్సవం జరపనున్నారు. బోనాల ఉత్సవానికి సంబంధించిన పోస్టర్ ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు తూర్పు జగ్గారెడ్డి ఆవిష్కరించారు. మాదిగ బోనాల ఉత్సవానికి, శ్రీ శ్రీ శ్రీ అంబాత్రేయ క్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీని ఆహ్వానించమని ఆయన హాజరు కాగలరని నిర్వాహకులు తెలిపారు. ఈ బోనాల ఉత్సవంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు, పోలీసులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ యువజన సంఘాల మాదిగ సోదర సోదరీమణులు, అధికారులు, వివిధ ప్రజాసంఘాల మాదిగ సోదర సోదరీమణులు, పార్టీలకతీతంగా వివిధ రాజకీయ పార్టీల మాదిగ సోదర సోదరీమణులు, విద్యార్థిని విద్యార్థులు, సామాజికవేత్తలు, కవులు, కళాకారులు, డప్పు వాయిద్య కళాకారులు, పెద్ద ఎత్తున పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వ్యాపారస్తులు, సంగారెడ్డి పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## హన్మంత్ రెడ్డి చొరవతో పోచంపల్లికి రూ.82 లక్షల అభివృద్ధి నిధులు



**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్: ఆగస్టు 6**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బహదూర్‌పల్లి 294వ డివిజన్ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో రూ.82 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో చాలా కాలంగా నెలకొన్న రోడ్లు, మురుగునీటి పారుదల సమస్యల పరిష్కారం కోసం సీఎంసీ నిధుల నుంచి రూ.82 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో సురక్ష గ్రీన్ మెడోస్ రహదారి అభివృద్ధికి రూ.20 లక్షలు, గాయత్రీ ఇండస్ట్రీస్-66 నుంచి హోలీ చైల్డ్ పాఠశాల వరకు సీసీ రహదారి నిర్మాణానికి రూ.15 లక్షలు, మేడ్చల్ రహదారి నుంచి గాయత్రీ నగర్ కాలనీ వరకు సీసీ రహదారి నిర్మాణానికి రూ.32 లక్షలు, భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు రూ.15 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. డివిజన్‌లోని ప్రతి కాలనీ, ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని అభివృద్ధి పనులను తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ ఉపాధ్యక్షుడు బొంగునూరి కిశోర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మైసిగారి శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షుడు అమరం ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ రామగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుధాకర్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు తిరుపతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకుడు సదానంద్, కాలనీ నాయకులు కిషన్ రెడ్డి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్



**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 5**

దుండిగల్ సర్కిల్ పరిధిలో సింహపురి కాలనీలో బి ఆర్ ఎస్ నాయకులు సాంబశివారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ నూతన విగ్రహాన్ని వారి జయంతి సందర్భంగా ప్రారంభించి, నివాళులర్పించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు శంబిపూర్ కృష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమం కోసం ఎన్నో పోరాటాలు చేశారని వారి ఉపన్యాయస లతో విద్యార్థులలో తెలంగాణ ప్రాముఖ్యతను తెలిపి ప్రతి యువత ఉద్యమంలో పాల్గొనే విధంగా చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించి, ప్రజల్లో ఆత్మగౌరవం, స్వాభిమానాన్ని పెంపొందించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకరని కొనియాడారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి బీజం వేసి, గ్రామం నుంచి నగరం వరకు ప్రతి తెలంగాణవాసి హృదయంలో ఉద్యమ జ్వాలను రగిలించిన మహనీయుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా చివరి శ్వాస వరకు అవిశ్రాంతంగా శ్రమించిన జయశంకర్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన కలలుగన్న సమానత్వ తెలంగాణను నిర్మించడం, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ద్వారానే ఆయనకు ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగనాయప్రసాద్ మాజీ డిప్యూటీ మేయర్ శనగల ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులు అర్పించారు.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి....





**డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ .....**
**విద్యార్థి విభాగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష**

తెలుగు జ్యోతి న్యూస్

ఆమదాలవలస నియోజకవర్గం :

ఆమదాలవలస వైసిపి పార్టీ కార్యాలయం ఎదుట నియోజకవర్గం సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష లో విద్యార్థి విభాగ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థి విభాగ నాయకుల మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రం లో జరిగిన డీఎస్సీ-2025 అక్రమాల పై వెంటనే సీబీఐ విచారణ జరిపించాలిని అన్నారు. అలాగే డీఎస్సీ అక్రమాలపై నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలిఅని అన్నారు.బకాయిలో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ను విద్యార్థులు కు వెంటనే చెల్లించాలని, హామీ ఇచ్చిన నిరుద్యోగ యువతికి నిరుద్యోగ భృతి 3000 వెంటనే ప్రకటించాలని యువజన, విద్యార్థి విభాగ సభ్యులతో, నాయకులు డిమాండ్ చేసారు.ఈకార్యక్రమంలోఆమదాలవలస మండల యువజన విభాగం అధ్యక్షులు దన్నన అజయ్ కుమార్, బొడ్డేపల్లి రమేష్ కుమార్, పొడుగు శ్రీనివాసరావు ,గురుగుబెల్లి శ్రీనివాసరావు ,దుంపల శ్యామ్ కుమార్,బొడ్డేపల్లి విశ్వేశ్వరరావు, సిల్లా మల్లికార్జున రావు, మొండేటి కూర్మ రావు, మామిడి కిరణ్ కుమార్, హేమంత్ కుమార్,సూర భాను, బొడ్డేపల్లి మన్మధ రావు, బమ్మిడి రాము, తమ్మినేని వెంకటరావు,మామిడి రమేష్ కుమార్, కూన రామకృష్ణ, పొదిలపు తిరుపతి రావు,బొడ్డేపల్లి వెంకటరమణ మూర్తి, చల్ల సింహాచలం, బూర గోపాల్ రావు, తమ్మినేని వెంకటరావు, వెలమల విష్ణు మూర్తి, నవీరి శ్రీను, నవీరి సంగమేశ్వరరావు, ముచుపల్లి నర్సింహమూర్తి, సంపతిరావు రామ రావు, సవాలపురపు లక్ష్మణరావు, పందిరిపల్లి ఉత్తమ్ కుమార్, బొడ్డేపల్లి రవికుమార్, కూసుమంచి శ్యాంప్రసాద్, గురుగుబెల్లి అప్పలనా యుడు, సత్యనారాయణ, ఇప్పిలి శ్రీనివాసరావు, దీపాల కిరణ్ కుమార్, కూటికుప్పల సన్యాసిరావు, బగ్గు కుమార్, కార్యకర్తలు మరియు అధిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బద్రీనాథ్ యాదవ్





తెలుగు జ్యోతి హైదరాబాద్, ఆగస్టు 6:

కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు బద్రీనాథ్ యాదవ్ గురువారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, సామర్థ్యం భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బద్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే శ్రీ గణేష్ నాయకత్వంలో కంటోన్మెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీగణేష్ రోజంతా దేవాలయాల సందర్శన, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.







తెలుగు జ్యోతి 06/08/2026.:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా పలు సామాజిక, సేవా మరియు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీగణేష్ రోజంతా దేవాలయాల సందర్శన, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.

ఉదయాన్నే తన నివాసంలో దివ్యాంగులకు కుట్టు మిషన్ పంపిణీ తో ప్రారంభించి, తుకారాం గేట్ లోని శ్రీ సాయి బాబా ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో మొక్కను నాటారు.

అడ్డగుట్ట డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ శిబిరంలో పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు.మారేడుపల్లిలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాల వివరాలు తెలుసుకొని పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. బోయిన్‌పల్లి ఎయిర్‌పోర్ట్ రోడ్ లోని మౌంట్ కార్మెల్ చర్చ్ ఆర్చ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు శంకుస్థాపన చేశారు. తరువాత కార్ఖానాలోని ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో, అలాగే పికెట్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మద్యాహ్నం మారేడుపల్లిలోని షెనాయ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయాల అర్చకులు, పూజారులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక యువతను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఉచితంగా క్రికెట్ కిట్లను అందజేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ఈ అన్ని కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీడబ్ల్యూజేఎఫ్ పటాన్‌చెరు మూడో మహాసభ ఘన విజయం



**జర్నలిస్టుల ఐక్యతకు వేదికగా నిలిచిన మహాసభ.. సీనియర్, జూనియర్ జర్నలిస్టులకు ఘన సత్కారం**

పటాన్‌చెరు ఆగస్టు 6 : తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు బాదిని శ్రీను, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యం ఆధ్వర్యంలో గురువారం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఐబీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ పటాన్‌చెరు మూడో మహాసభ ఘన విజయాన్ని సాధించింది. ముందుగా ఇచ్చిన పిలుపుకు విశేష స్పందన లభించగా, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు పాల్గొని జర్నలిస్టుల సంక్షేమం, అక్రిడిటేషన్, వృత్తిపరమైన సమస్యలు, మీడియా రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, సంఘ భవిష్యత్ కార్యాచరణ, సంస్థ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.మహాసభలో సీనియర్ జర్నలిస్టులతో పాటు జూనియర్ జర్నలిస్టులను శాలువాలతో ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ సత్కార కార్యక్రమం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, జర్నలిస్టుల మధ్య ఆత్మీయతను మరింత పెంచింది.అనంతరం టీడబ్ల్యూజేఎఫ్ పటాన్‌చెరు డివిజన్ నూతన కమిటీని ఎన్నుకుని సభ్యులను అభినందించారు. నూతన కమిటీ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సంఘ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేయాలని సంకల్పించింది.

ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు బాదిని శ్రీను, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యం మాట్లాడుతూ, మహాసభ విజయవంతానికి సహకరించిన ప్రతి జర్నలిస్టుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. “జర్నలిస్టుల ఐక్యతే మా బలం. అందరి సహకారం, నమ్మకం, భాగస్వామ్యంతోనే ఈ మహాసభ విజయవంతమైంది. భవిష్యత్‌లో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం టీడబ్ల్యూజేఎఫ్ మరింత బలంగా పోరాడుతుంది. ప్రతి జర్నలిస్టు ఈ సంఘాన్ని తన సొంత కుటుంబంగా భావించి ముందుకు తీసుకెళ్లాలి” అని వారు పేర్కొన్నారు. మహాసభ విజయవంతం కావడం పటాన్‌చెరు నియోజకవర్గ జర్నలిస్టుల ఐక్యతకు నిదర్శనమని, ఇదే స్ఫూర్తితో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి శాశ్వత ప్రాతిపదికన ఇల్లు లేదా ఇళ్ల స్థలాన్ని వెంటనే కేటాయించాలి...

**ఆరోగ్య భద్రత జర్నలిస్టులందరికీ ఉచిత, మెరుగైన వైద్యం అందించేలా తక్షణమే హెల్త్ కార్డులు మంజూరు చేయాలి...**
**మధిర ప్రెస్ క్లబ్ డిమాండ్...**

మధిర ఖమ్మం జిల్లా ఆగస్టు 06
తెలుగు జ్యోతి ప్రతినిధి:




సమాజంలో నిత్యం ప్రజా సమస్యలపై గళం ఎత్తుతూ, ప్రభుత్వాల పనితీరును ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తున్న జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని మధిర ప్రెస్ క్లబ్ స్పష్టం చేసింది. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇల్లు మరియు ఇళ్ల స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేస్తూ, ఈ డిమాండ్ల సాధన కోసం త్వరలోనే ఒక ప్రత్యేక కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. గురువారం మధిర ప్రెస్ క్లబ్ కార్యాలయంలో గౌరవ అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జీవీ, అరుణ్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం శ్రమించే జర్నలిస్టులు అనేక కుటుంబ మరియు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. అర్హులైన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి శాశ్వత ప్రాతిపదికన ఇల్లు లేదా ఇళ్ల స్థలాన్ని కేటాయించాలి.జర్నలిస్టులందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు హెల్త్ కార్డులను తక్షణమే మంజూరు చెయ్యాలని, విధి నిర్వహణలో భాగంగా నిత్యం ప్రయాణాలు చేసే జర్నలిస్టులకు రైల్వే మరియు బస్సు పాసులను మంజూరు చేయాలని ఈ ఈ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ప్రత్యేకంగా కోరారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు లిక్కీ రవీందర్, వంగూరు గోపి, సహాయ కోశాధికారి యడవల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి అర్జున్, సహాయ కార్యదర్శులు వాసు,సుధీర్ శంకరాచారి, మహంకాళి శ్రీనివాసరావు, చారుగుండ్ల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించిన (జెడ్పి హెచ్ ఎస్ )పెద్ద చల్మెడ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు.





తెలుగు జ్యోతి దినపత్రిక 6 ఆగస్టు
సంగారెడ్డి ప్రతినిధి ప్రేమ్.

సంగారెడ్డి జిల్లా, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ జయంతిని మునిపల్లి మండలం జెడ్ పి హెచ్ ఎస్ పెద్ద చల్మెడ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సంతోషి కుమారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రావడానికి జయశంకర్ సార్ ప్రధాన కారణం అన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం రావటం నిలవడం చరిత్రాత్మకం అన్నారు. మన నీళ్లు, నిధులు, నియామకాలు మొత్తం మన తెలంగాణకు దక్కడం వలన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనీ వారు పేర్కొన్నారు . తెలంగాణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తుంచుకొని వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో మీరు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉపాధ్యాయులు సోమలింగం, పెద్దాపురం దుర్గయ్య, కృష్ణకుమారి, సూరజ్, అమ్రమ్మ, రవీందర్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 16 ఏళ్లకే జీవితానికి వీడ్కోలు...





**అనాధగా మారిన ఒడిశా బాలికకు**
**అండగా నిలిచిన ఎండీఆర్ ఫౌండేషన్**
**స్వగ్రామానికి తరలించే పరిస్థితి లేకపోవడంతో మానవత్వంతో**
**అంత్యక్రియలు నిర్వహించిన సేవా సంస్థ**

పటాన్‌చెరు: ఆగస్టు 6 తెలుగు
జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

జీవితంపై సరైన అవగాహన లేకుండా చిన్న వయసులో భావోద్వేగంతో తీసుకునే నిర్ణయాలు ఎంతటి విషాదాలకు దారితీస్తాయో మరోసారి గుర్తు చేసిన హృదయవిదారక ఘటన పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో చోటుచేసుకుంది. ఒడిశా రాష్ట్రానికి చెందిన కేవలం 16 ఏళ్ల లీజా ఇంట్లో చెప్పకుండా ప్రేమ వివాహం చేసుకుని భర్తతో కలిసి ఇస్నాపూర్‌లో నివసిస్తోంది. అయితే భార్యాభర్తల మధ్య ఏర్పడిన చిన్న చిన్న విభేదాలు, జీవిత అనుభవం లేకపోవడం, భావోద్వేగానికి లోనవడం వంటి కారణాలతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఈ విషాదంతో రెండు కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. మృతదేహాన్ని స్వగ్రామమైన ఒడిశాకు తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో ఆమె అంతిమయాత్ర ఎలా నిర్వహించాలనే ఆందోళన నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న ఎండీఆర్ ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ అవసరమైన ఏర్పాట్లు చేసి, లీజాకు స్థానికంగా గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఆ కష్ట సమయంలో కుటుంబానికి ధైర్యం చెప్పి చివరి వరకు అన్ని కార్యక్రమాల్లో పాల్గొని తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. “చిన్న చిన్న సమస్యలకు ఆత్మహత్య ఎప్పుడూ పరిష్కారం కాదు. ఒక్క క్షణం ఆలోచించి, కుటుంబ సభ్యులతో లేదా నమ్మకమైన వారితో మాట్లాడితే అనేక ప్రాణాలు నిలుస్తాయి. లీజా లాంటి విషాదాలు మళ్లీ జరగకూడదు. యువత తొందరపాటు నిర్ణయాలకు దూరంగా ఉండాలి” అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు కూడా ఎండీఆర్ ఫౌండేషన్ చేసిన సేవను అభినందిస్తూ, కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం గొప్ప మానవతా విలువ అని పేర్కొన్నారు. ఈ హృదయవిదారక ఘటన ప్రతి కుటుంబానికి, ప్రతి యువతకు ఒక హెచ్చరికగా నిలుస్తోంది. ప్రేమ, వివాహం, కుటుంబ జీవితం అనేవి సహనం, పరస్పర అవగాహన, బాధ్యతతో ముందుకు సాగాల్సిన ప్రయాణమని, క్షణిక భావోద్వేగంతో తీసుకునే నిర్ణయం జీవితాన్నే ముగించేస్తుందని సామాజిక వేత్తలు సూచిస్తున్నారు.

# రైతులకు సాగునీటి తిప్పలు తప్పించాలి

**పెండింగ్ విద్యుత్ కనెక్షన్లపై శ్రీ తొండపు దశరథ జనార్ధన్ ఆగ్రహం...**
**యుద్ధప్రాతిపదికన ట్రాన్స్‌ఫార్మర్లు, సామగ్రి మంజూరు చేయాలి:**
**టిడిపి నాయకులు దశరథ జనార్ధన్...**

జగ్గయ్యపేట ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు
06 తెలుగు జ్యోతి ప్రతినిధి:





రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అత్యవసరంగా మంజూరు చేసి సాగునీటి సమస్య లేకుండా చూడాలని జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, జయప్రద ఫౌండేషన్ చైర్మన్ శ్రీ తొండపు దశరథ జనార్ధన్ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను కోరారు. కొన్ని రోజులుగా రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తులు చేసి, నిర్ణీత రుసుములు చెల్లించినప్పటికీ ఇప్పటికీ కనెక్షన్లు మంజూరు కాకపోవడంతో రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. సాగు కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో గత శుక్రవారం విజయవాడ విద్యుత్ శాఖ డీఈఈ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించగా మొత్తం 303 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు వెల్లడించారని తెలిపారు. వాటిలో చిలకల్లు పరిధిలో 178, వత్సవాయి పరిధిలో 91, పెనుగంచిప్రోలు పరిధిలో 34 కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయని, వీటి కోసం 61 ట్రాన్స్‌ఫార్మర్లు, కేబుల్స్, ఇతర విద్యుత్ సామగ్రి అవసరమని, కొన్ని ప్రాంతాల్లో టర్న్‌కీ విధానంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాల్సి ఉందని అధికారులు వివరించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లు, అవసరమైన సామగ్రిని మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు. ఈరోజు ఏడీఈ కార్యాలయంలో సబ్‌స్టేషన్‌ల వారీగా పనుల పురోగతిని సమీక్షించగా 22 ట్రాన్స్‌ఫార్మర్లు, అవసరమైన సామగ్రి ఇప్పటికే సబ్‌స్టేషన్‌లకు చేరుకున్నాయని, వాటి ద్వారా ఇప్పటివరకు 37 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామని, ఈ వారంలో మరో 74 కనెక్షన్లు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారని వెల్లడించారు. అయితే ఇంకా 39 ట్రాన్స్‌ఫార్మర్లు అవసరం ఉన్నాయని, అవి అందిన వెంటనే మిగిలిన 192 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారని అన్నారు. రైతులు పంటల సాగులో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా మిగిలిన ట్రాన్స్‌ఫార్మర్లు, సామగ్రిని కూడా తక్షణమే మంజూరు చేసి అన్ని పెండింగ్ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను త్వరితగతిన పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ ని శ్రీ తొండపు దశరథ జనార్ధన్ విజ్ఞప్తి చేశారు.

## టిఆర్ఎస్ సంకల్ప సభకు భారీ జనంతో బయలుదేరిన లక్ష్మీపతి రాజు




నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 6

నిజాంపేట తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో సరూర్ నగర్ లో నిర్వహించిన తెలంగాణ సామాజిక న్యాయ సంకల్ప సభకు ప్రగతి నగర్ తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ నాయకుడు ఏ ఎల్ పి రాజు ఆధ్వర్యంలో భారీ జన సందోహంతో బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని వీరికి న్యాయం జరగాలంటే రాబోవు ఎన్నికలలో తెలంగాణ రక్షణ సేన కవితా పార్టీని గెలిపించాలన్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ బడుగు బలహీన వర్గాల కోసమే పుట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు ఎక్కడ కూడా సముచిత స్థానం లేదని బీసీలను కేవలం ఓటు బ్యాంకుకు వాడుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## మాదిగ బోనాల ఉత్సవాలో పాల్గొనాలని సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ గారిని ఆహ్వానించిన మాదిగ బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు.



తెలుగు జ్యోతి దినపత్రిక 6, ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి, డీ ప్రేమ్.

సంగారెడ్డి జిల్లా ,సంగారెడ్డి పట్టణంలో ఈనెల ఆగస్టు 8 శనివారం నాడు నిర్వహించే మాదిగ మహారాజుల బోనాల పండుగ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొనాలని సంగారెడ్డి పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కూన వనిత సంతోష్ గారికి ఆహ్వాన పత్రికను అందజేశారు. కూన వనిత సంతోష్ వారు మాట్లాడుతూ మాదిగ బోనాల ఉత్సవ ర్యాలీ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొంటానని హామీ ఇవ్వడం జరిగింది.

## మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన పద్మ ప్రసాద్



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 6

మేడ్చల్ మల్కాజిగిరి బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిల్డర్ సెల్ అధ్యక్షుడు పద్మ ప్రసాద్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు బుధవారం సాయంత్రం ప్రకటించిన నియామకాల్లో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్ల బిజెపి పార్టీ అధ్యక్షులుగా డి. గిరివర్ధన్ రెడ్డి నియమితులవడంతో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పార్టీ బలోపితం అవుతుందన్నారు. గిరి వర్ధన్ రెడ్డి “విద్యార్థి దశలో ఏబీవీపీ హోల్ టైమర్ గా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పనిచేసిన గిరివర్ధన్ రెడ్డి , ఆ తర్వాత ఆర్ఎస్ఎస్ సంఘ పరివార క్షేత్రాల్లో క్రియాశీలకంగా సేవలందించారు. భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి జిల్లా కన్వీనర భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహించారు. మల్కాజ్గిరి పార్లమెంటు పరిధిలో ఉత్సాహవంతులైన కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రోత్సహించే నాయకుడిగా గుర్తింపు పొందారు. గిరివర్ధన్ రెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియమితులు కావడం అత్యంత సంతోషదాయకం. వారి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై పోరాడుతూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నానని తెలిపారు.

# సామాజిక తెలంగాణ సంకల్ప సభని విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకునికి కృతజ్ఞతలు.

శేరిలింగంపల్లి నుండి 1000 మందితో భారీ ర్యాలీ.

**టీ ఆర్ ఎస్ ఇంచార్జ్ వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్.**

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, ఆగస్టు 06:

శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత తలపెట్టిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ కార్యక్రమం ను ఆగస్టు 6న ఈ రోజు రంగారెడ్డి జిల్లా లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ రోజు జరిగిన సభకు శేరిలింగంపల్లి నుండి 1000 మంది టీ ఆర్ ఎస్ నాయకులు ర్యాలీ గా వెళ్లి సభను విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత కవితక్క మాట్లాడుతూ బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు అగ్రవర్ణాల పేదలకు నిజమైన సామాజిక తెలంగాణ సాధ్యపడాలంటే అది టీ ఆర్ ఎస్ పార్టీ తోనే సాధ్యం అని కల్వకుంట్ల కవిత చెప్పడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను, మహిళలను, నిరుద్యోగ యువతను, రైతులను హక్కున చేర్చుకొని కల్వకుంట్ల కవిత కాపాడుకుంటుందని కవితక్క చెప్పడం జరిగింది . తెలంగాణ రాష్ట్రం వచ్చినంక ఏం మార్పు వచ్చిందని, సకల జనులంతా ఏమి కోల్పోయారని , ఏం చేస్తే స్వరాష్ట్ర స్వచ్ఛమైన పాలనలో సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు వస్తాయని తెలిపేందుకే ఈ సభ కార్యక్రమం అని కవితక్క తెలియచేసారు. అదేవిధంగా స్వాతంత్రం వచ్చి నేటికి 80 ఏళ్లు పూర్తయిన విద్య, వైద్యం వ్యాపారం గానే కొనసాగుతుంది, రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఒక్క



నోటిఫికేషన్ లేకుండా శాపంగా మారింది, తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా తమ హక్కుల కోసం కొట్లాడేందుకు ప్రభుత్వంపై పోరాడేందుకు ఈ సామజిక న్యాయం సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు. గ్రామ గ్రామాన మరియు ట్యాంకు బండ్ దగ్గర జయ శంకర్ సార్ విగ్రహం పెట్టాలని మరియు ప్రతి జిల్లాలో సామజిక న్యాయ తెలంగాణ గురించి మీటింగ్ పెట్టి అందరికి తెలియచేయాలనీ కవితక్క చెప్పడం జరిగింది. సంక్రాంతి తర్వాత వేల మంది కార్యకర్తలతో సామజిక న్యాయం కోసం ఢిల్లీ కి వెళ్లాలని ఈ సందర్భంగా కవితక్క పిలుపునివ్వడం జరిగింది. ఈ



కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ టీ ఆర్ ఎస్ నాయకులు అస్లాం, దయానంద్,కుమార్, విష్ణు, మురుగేసన్,ప్రవీణ్, సూర్యప్రకాష్ , యాదగిరి, రాంభూపాల్ రెడ్డి,స్వామి గౌడ్, వలి,చందు, అసిఫ్, లక్ష్మి, మాధవి మరియు నాయకులు 1000 మంది వరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను విజయవంతం చేసిన ప్రతి టీ ఆర్ ఎస్ నాయకులుకు మరియు కార్యకర్తలకు వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియచేసారు.

# సీఎంసీ పరిధిలో అసంపూర్తి పనులు వెంటనే పూర్తి చేయాలి

**ఎంసిపిఐ(యు) వినతి**

**కమిషనర్ జి. సృజనకు వినతిపత్రం**

**డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై యుద్ధప్రాతిపదికన చర్యలు కోరిన నాయకులు**

**త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని కమిషనర్ హామీ**

తెలుగుజ్యోతి మియాపూర్, ఆగస్టు 6:

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ, ఎస్‌డీపీ నాలా, ఎస్‌టీపీ లైన్, రోడ్ల అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేసి ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని ఎంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం సీఎంసీ కమిషనర్ జి. సృజన ఐఏఎస్‌కు వినతిపత్రాన్ని అందజేసింది. వినతిపత్రంలో మియాపూర్, మాదాపూర్, హైదర్‌నగర్ డివిజన్ల పరిధిలో అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ, ఎస్‌డీపీ, ఎస్‌టీపీ లైన్ పనులు నెలల తరబడి, కొన్ని చోట్ల మూడేళ్లుగా కూడా అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.




ఇంజినీరింగ్ లోపాల వల్ల వర్షం పడితే మురుగు నీరు ఇళ్లలోకి చేరడం, రోడ్లు బురదమయంగా మారడం, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని వివరించారు. పటేల్ చెరువు వద్ద ఎస్‌డీపీ నాలా, ఎస్‌టీపీ లైన్‌లో సాంకేతిక లోపాలను సరిచేయాలని, సెంట్ రీటా స్కూల్--ఎఫ్‌సీఐ కాలనీ పార్క్ నుంచి హనుమాన్ ఆలయం వరకు, మియాపూర్ హెడ్ బ్యాంక్--నడిగడ్డ తాండ రహదారి, ముజఫర్ అహ్మద్ నగర్, టీఎన్ నగర్, చందానగర్--హైటెక్ సిటీ మంజీరా రోడ్డు, మక్తా మహబూబ్ చెరువు కట్ట ప్రాంతాల్లో నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. అలాగే తవ్విన రోడ్లను నాణ్యమైన సీసీ లేదా బీటీ రోడ్లుగా పునరుద్ధరించాలని, డ్రైనేజీ జామ్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతికి స్పందించిన కమిషనర్ జి. సృజన, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పల్లె మురళి, ఇస్లావత్ దశరథ్ నాయక్‌తో పాటు కమిటీ సభ్యులు జి. శివాని, బి. విమల, ఇక్రాన్ షేక్, ఆకుల రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళులు



**శేరిలింగంపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో జయంతి వేడుకలు**

**మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళి**

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, ఆగస్టు 6:





తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్త, తెలంగాణ ఆత్మగౌరవ ఉద్యమానికి మార్గదర్శకుడు ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లింగంపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆలోచనలు, ఆశయాలు, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానానికి ఆయన చూపిన మార్గం భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాల సాధన, తెలంగాణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కట్టుబడి పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## 71 కొలిక్కి ఫోన్ ట్యాపింగ్ కేసు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం అత్యంత కీలకమైన చివరి ఘట్టానికి చేరుకుంది. ఈ కేసులో వేగంగా విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం ఆగస్టు 15 నాటికి నాంపల్లి కోర్టులో భారీ అదనపు ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు వేగంగా సన్నాహాలు చేస్తోంది. దాదాపు 600 మందికి పైగా బాధితులు, సాక్షుల వాంగ్మూలాలు , ఇప్పటికే అరెస్ట్ అయిన నిందితుల కన్ఫెషన్ స్టేట్‌మెంట్స్ ఆధారంగా పక్కా సాంకేతిక ఆధారాలతో ఈ అదనపు అభియోగపత్రాన్ని సీనియర్ అధికారులు రూపొందించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ ఛార్జ్‌షీట్ దాఖలు ద్వారా దేశ చట్టపరమైన చరిత్రలోనే ఒక అరుదైన మైలురాయి నమోదు కాబోతోంది. సాధారణంగా కేసులలో ప్రయోగించే ఐపీసీ సెక్షన్లతో పాటు చట్టవిరుద్ధంగా వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛపై నిఘా పెట్టినందుకు గాను ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ కింద అత్యంత కీలకమైన సెక్షన్లను జోడిస్తూ ఈ ఛార్జ్‌షీట్ సిద్ధం చేశారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి రక్షణ నిఘా వ్యవస్థలను రాజకీయ స్వలాభం కోసం వాడారనే తీవ్ర ఆరోపణల నేపథ్యంలో టెలిగ్రాఫ్ చట్టం కింద నమోదు చేస్తున్న సెక్షన్లు నిందితులకు చట్టపరంగా పెద్ద చిక్కులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది. గత కొద్ది నెలలుగా కొనసాగుతున్న విచారణలో సిట్ అధికారులకు లభించిన సాంకేతిక ఆధారాలు , డిజిటల్ ఫోరెన్సిక్ డేటా ఈ కేసులో ప్రాణవాయువులా మారాయి. రాజకీయ నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తలు, మీడియా ప్రతినిధులతో సహా నగరంలోని పలువురు ప్రముఖుల ఫోన్‌లను నిబంధనలకు విరుద్ధంగా ట్యాప్ చేసినట్లు సేకరించిన ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి. నిందితులు డేటాను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, రికవర్ చేసిన హార్డ్ డిస్క్‌లు, కన్ఫెషన్స్ ఆధారంగా బలమైన సాక్ష్యాధారాల నెట్‌వర్క్‌ను సిట్ రూపొందించింది. ఈ సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ కేవలం క్రిమినల్ పరిణామాలకు మాత్రమే పరిమితం కాకుండా, తెలంగాణ రాజకీయ చిత్రాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే సూచనలు కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన పలువురు ఉన్నతాధికారుల పాత్ర, పొలిటికల్ మాస్టర్‌మైండ్స్ చుట్టూ ఈ విచారణ ఉచ్చు బిగుస్తోంది. ఆగస్టు 15న ఛార్జ్‌షీట్ కోర్టు ముందుకొస్తే, ఇప్పటివరకు తెరవెనుక ఉన్న పలువురు ప్రముఖుల పేర్లు అధికారికంగా వెలుగులోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ అదనపు అభియోగపత్రంలో రాజకీయ నేతల పేర్లు ఉంటాయా అన్నది కీలకంగా మారింది. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి వారి పేర్లు గతంలో ప్రచారం లోకి వచ్చాయి.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10 నా జరిగే జైల్ బరోలో పాల్గొనండి.




**కార్పొరేట్ లాభాల కోసమే లేబర్ కోడ్స్( సిఐటియు )రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు.**

తెలుగు జ్యోతి దినపత్రిక 6 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి,డీ ప్రేమ్ .

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం మల్కాపూర్ చౌరస్తా వద్ద ఆటో జాతరను ఉద్దేశించి మాట్లాడిన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు. వారితోపాటు, బీరం మల్లేశం సిఐటియు నాయకులు, సాయిలు సిఐటియు నాయకులు వారితోపాటు తదితర కార్మిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## భారత్‌లో రికార్డు ప్రీ-ఆర్డర్లు నమోదు చేసిన శామ్‌సంగ్ కొత్త ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు

**72 గంటల్లో 2.71 లక్షలకు పైగా ప్రీ-ఆర్డర్లు**

**టైర్-2 నగరాల నుంచే 45 శాతం బుకింగ్‌లు**

**30 నెలల వరకు సున్నా ముందస్తు చెల్లింపు, వడ్డీలేని ఈఎంఐ సౌకర్యం**

తెలుగుజ్యోతి, హైదరాబాద్ ఆగస్టు 6:



శామ్‌సంగ్ విడుదల చేసిన ఎనిమిదో తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు గ్యాలక్సీ జెడ్ ఫోల్డ్8 అల్ట్రా, గ్యాలక్సీ జెడ్ ఫోల్డ్8, గ్యాలక్సీ జెడ్ ఫ్లిప్8 భారతదేశంలో రికార్డు స్థాయిలో ప్రీ-ఆర్డర్లను నమోదు చేశాయి. జూలై 22న ప్రారంభమైన ప్రీ-ఆర్డర్లకు కేవలం 72 గంటల్లోనే 2,71,000కు పైగా బుకింగ్‌లు నమోదయ్యాయి. గత ఏడాది విడుదలైన మోడళ్లకు ఇదే స్థాయి ప్రీ-ఆర్డర్లు నమోదు కావడానికి 15 రోజులు పట్టగా, ఈసారి మూడు రోజుల్లోనే ఆ మైలురాయిని చేరుకోవడం విశేషం. మొత్తం ప్రీ-ఆర్డర్లలో 45 శాతం టైర్-2 నగరాలు మరియు చిన్న పట్టణాల నుంచే రావడం గమనార్హం. ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లపై మహానగరాలకే పరిమితమైన ఆసక్తి ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరిస్తోందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. చిన్న పట్టణాల్లో కూడా అత్యాధునిక సాంకేతికతను స్వీకరించే వినియోగదారుల సంఖ్య వేగంగా పెరుగుతోందని శామ్‌సంగ్ తెలిపింది. ఈ ఏడాది ప్రారంభంలో విడుదలైన ఎస్26 సిరీస్ ప్రీ-ఆర్డర్లకు సమానమైన స్పందన కొత్త ఫోల్డబుల్ సిరీస్‌కు లభిస్తుందనే ఆశాభావాన్ని సంస్థ వ్యక్తం చేసింది. ఫోల్డబుల్ టెక్నాలజీని భారతీయ వినియోగదారులు వేగంగా ఆదరిస్తున్నారనే విషయాన్ని ఈ స్పందన స్పష్టం చేస్తోందని పేర్కొంది. కస్టమర్ల కోసం శామ్‌సంగ్ ప్రత్యేక ఆఫర్‌ను కూడా ప్రకటించింది. 30 నెలల వరకు సున్నా ముందస్తు చెల్లింపు, వడ్డీలేని ఈఎంఐ సౌకర్యంతో గ్యాలక్సీ జెడ్ ఫోల్డ్8 అల్ట్రా, గ్యాలక్సీ జెడ్ ఫోల్డ్8, గ్యాలక్సీ జెడ్ ఫ్లిప్8లను ప్రీ-ఆర్డర్ చేసుకునే అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా శామ్‌సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా అధ్యక్షుడు, సీఈఓ జెబి పార్క్ మాట్లాడుతూ, భారతీయ వినియోగదారులు అత్యాధునిక సాంకేతికతతో కూడిన పరికరాలను వేగంగా స్వీకరిస్తున్నారని అన్నారు. వ్యక్తిగతీకరించిన కృత్రిమ మేధస్సు సౌకర్యాలతో రూపొందించిన ఈ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు భారత్‌లో తయారైనవే కాకుండా, భారతీయ పరిశోధన--అభివృద్ధి బృందం సామర్థ్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. టైర్-2 నగరాల నుంచి వచ్చిన భారీ స్పందన ఈ విభాగంలో కొత్త వృద్ధి అవకాశాలకు సంకేతమని ఆయన అభిప్రాయపడ్డారు.

## చందానగర్‌లో 26 సీసీ కెమెరాల ఏర్పాటు



**నేరాల నియంత్రణకు కీలక కూడళ్లలో నిఘా వ్యవస్థ**

**రూ.3 లక్షల విరాళం అందించిన మిర్యాల రాఘవరావు**

**వారం రోజుల్లో ఏర్పాటు పనులు పూర్తి చేయనున్న పోలీసులు**

తెలుగుజ్యోతి చందానగర్, ఆగస్టు 6:

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, నేరాల దర్యాప్తును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్లలో 26 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. డీసీపీ చింతమనేని శ్రీనివాస్ మరియు ఏసీపీ సి. హెచ్.వై. శ్రీనివాస్ కుమార్ సూచనల మేరకు బీఎస్ఎన్ఎల్ ఎక్స్ రోడ్, హుడా కాలనీ ఎక్స్ రోడ్, ఆర్‌యూబీ ఎక్స్ రోడ్, నల్లగండ్ల అండర్‌బ్రిడ్జ్, లింగంపల్లి రైల్వే స్టేషన్, లింగంపల్లి రైతు బజార్, గోపనపల్లి ఎక్స్ రోడ్ ప్రాంతాల్లో ఈ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. నేరాల నివారణ దృష్ట్యా ఈ ప్రాంతాలను అత్యంత కీలకమైనవిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన నిధుల కోసం చందానగర్‌కు చెందిన మిర్యాల రాఘవరావు రూ. 3 లక్షల చెక్కును విరాళంగా అందజేశారు. ప్రజల భద్రత కోసం పోలీసులకు సహకరించిన ఆయనకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటు పనులను వారం రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పోలీసులు వెల్లడించారు. అలాగే నేరాల నివారణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి ఇంటి ముందు రహదారిని కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు




జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఆధ్వర్యంలో ఘన నివాళులు
తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సార్ పాత్ర చిరస్మరణీయం: నారాయణ్ అమిత్

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, ఆగస్టు 6:

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఐఏఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జోన్, సర్కిల్ పరిధిలోని ఉన్నతాధికారులు, సిబ్బంది జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ సార్ చేసిన మేధోపరమైన పోరాటం, ఆయన అందించిన సిద్ధాంతాలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సాకారం చేయడంలో ఆయన చేసిన కృషి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి, ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోన్, సర్కిల్ పరిధిలోని పలువురు ఉన్నతాధికారులు, కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఆచార్య జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# శేరిలింగంపల్లిలో ఈఆర్వో నారాయణ్ అమిత్ ఆధ్వర్యంలో సర్వపక్ష సమావేశం

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై రాజకీయ పార్టీలతో సమీక్ష
ఆగస్టు 10తో ముగియనున్న ఎస్ఐఆర్ గడువుపై కీలక చర్చ
అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు: ఈఆర్వో

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, ఆగస్టు 6:




శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్వో), జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఐఏఎస్ ఆధ్వర్యంలో గురువారం శేరిలింగంపల్లి జోన్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్వపక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్వోలు) హాజరయ్యారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక ఓటర్ల ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో, ఇప్పటివరకు జరిగిన పురోగతిని ఈఆర్వో నారాయణ్ అమిత్ సమీక్షించారు. తుది గడువు సమీపిస్తున్నందున ఓటరు నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పలు సూచనలు, అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన ఈఆర్వో నారాయణ్ అమిత్, రాజకీయ పార్టీల నుంచి వచ్చిన సూచనలను పరిశీలించి, పారదర్శకంగా తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, ఎలాంటి పొరపాట్లు లేని ఓటర్ల జాబితా రూపొందించేందుకు అధికారులు, రాజకీయ పార్టీలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# గోల్డ్ మాన్ కొండా విజయ్‌కుమార్ కార్యాలయంలో ఘనంగా రిపోర్టర్ వి. విష్ణు పుట్టినరోజు వేడుకలు



గోల్డ్ మాన్ కొండా విజయ్‌కుమార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహణ
స్పైనల్ కార్డ్ సమస్యతో బాధపడుతున్న చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం
లయన్స్ క్లబ్, హోప్ ఫౌండేషన్ సభ్యుల సేవా సందేశం

శేరిలింగంపల్లి, ఆగస్టు 6:





రిపోర్టర్ వి. విష్ణు పుట్టినరోజు వేడుకలు ప్రముఖ సామాజిక సేవకుడు గోల్డ్ మాన్ కొండా విజయ్‌కుమార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను కేవలం జన్మదిన వేడుకలకే పరిమితం చేయకుండా, సేవా కార్యక్రమంగా నిర్వహిస్తూ స్పైనల్ కార్డ్ సమస్యతో బాధపడుతున్న ఓ చిన్నారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ మాన్ కొండా విజయ్‌కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు, హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు, స్నేహితులు, సామాజిక కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు పాల్గొని విష్ణుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొండా విజయ్‌కుమార్ స్వయంగా విష్ణుతో కలిసి కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో స్పైనల్ కార్డ్ సమస్యతో బాధపడుతున్న చిన్నారి కుటుంబానికి నగదు ఆర్థిక సహాయం అందజేశారు. పుట్టినరోజులు వంటి శుభ సందర్భాలను సేవా కార్యక్రమాలకు వేదికగా మార్చడం సమాజానికి ఆదర్శమని వారు పేర్కొన్నారు. వి. విష్ణు జర్నలిస్టుగా తన వృత్తి బాధ్యతలను నిర్వర్తిస్తూనే, హోప్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ద్వారా రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, విద్యార్థులకు సహాయం, పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని పలువురు కొనియాడారు. గోల్డ్ మాన్ కొండా విజయ్‌కుమార్ కూడా హోప్ ఫౌండేషన్ ద్వారా అన్నదానం, వైద్య సహాయం, విద్యా ప్రోత్సాహం, పేద కుటుంబాలకు ఆర్థిక సాయం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శాంతిభూషణ్ రెడ్డి, మారం వెంకట్, మారం ప్రసాద్, రాజశేఖర్, బర్క మల్లేష్, రవీందర్, మధుసూదన్ రెడ్డి, శంకర్, షర్ఫుద్దీన్, దత్తుతో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు, హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సేవా సందేశంతో ముగిసింది.

## కల్వకుంట శాంతినగర్ లోని అమ్మవారి తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న( బి ఆర్ ఎస్) యువ నాయకులు పట్నం రవితేజ.



తెలుగు జ్యోతి దినపత్రిక 6 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి , డీ ప్రేమ్.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలోని కల్వకుంట, శాంతినగర్ లోని అమ్మవారి తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న పట్నం రవితేజ బి ఆర్ ఎస్ సంగారెడ్డి నియోజకవర్గం యువనాయకులు.( పి ఎం కె )ఫౌండేషన్ వైస్ చైర్మన్, పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వారితోపాటు కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ యువత, పిఎంకే సభ్యులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారు.

## వినాయక్ నగర్ కాలనీలో ఘనంగా రిపోర్టర్ వి. విష్ణు పుట్టినరోజు వేడుకలు



కాలనీ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు

తెలుగుజ్యోతి బాలానగర్, ఆగస్టు 6:



కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ వినాయక్ నగర్ కాలనీలో రిపోర్టర్ వి. విష్ణు పుట్టినరోజు వేడుకలను కాలనీ అధ్యక్షుడు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ సభ్యులు విష్ణుతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రిపోర్టర్‌గా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న విష్ణు సేవలను కాలనీ సభ్యులు ప్రశంసించారు. సమాజానికి మరింత సేవ చేస్తూ, ప్రజల గొంతుకగా కొనసాగాలని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధిరాములు, శ్రీధర్, శంకర్, రిషి, సందీప్, సాయి రాజేష్తో పాటు వినాయక్ నగర్ కాలనీ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

## ఏఎన్ఎంల అందోళన

**హైదరాబాద్ :** విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, డిమాండ్ల సాధన కోసం...ఏఎన్ఎంలు హైదరాబాద్ లో ఆందోళనకు దిగారు. కోఠి డిఎంఈ ఆవరణలో నిర్వహించిన మహా ధర్నా కు ఏఎన్ఎంలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు ఓటీపీ ఇవ్వడానికి భయపడుతున్నారని... యూనియన్ నాయకులు తెలిపారు. అంతే కాకుండా ఆధార్ ఫొటో కాపీ లేదా ఇతర వ్యక్తిగత వివరాలు ఇవ్వడానికి... ఆసక్తి చూపడం లేదన్నారు. దింతో ఎబిహెచ్ఏ రూపొందించడంలో ఫీల్డ్ స్థాయిలో చాలా క్లిష్టంగా మారుతోందని వెల్లడించారు. తమకు కేటాయిస్తున్న ఎఎన్ సి లక్ష్యాలను ప్రస్తుత జనాభా పరిస్థితులకు... అనుగుణంగా పున:పరిశీలించాలని కోరారు. అలాగే ప్రతి సేవకు ఎబిహెచ్ఎ లింకింగ్, ఓటీపీ తప్పనిసరి చేయడం వల్ల.. ఫీల్డ్ లో అనేక ఆచరణాత్మక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. దయచేసి ఈ సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారం చూపించి... ఎ ఎన్ఎంలపై ఉన్న అధిక ఆన్ లైన్ పనిభారాన్ని తగ్గించి... ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం కల్పించాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఏఎన్ఎంపై పని భారం తగ్గించాలని... రెగ్యులర్ పోస్టుల రిక్రూట్ మెంట్ ను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## జయశంకర్ సార్ కు సీఎం రేవంత్ నివాళులు

**హైదరాబాద్ :** తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సైద్ధాంతిక బలాన్ని అందించిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ రి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పడంలో, ఉద్యమానికి దిశానిర్దేశం చేయడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవని పేర్కొన్నారు. తన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కులు, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం అంకితం చేసిన గొప్ప విద్యావేత్త, మేధావి, ఉద్యమకారుడు జయశంకర్ ని కొనియాడారు. జయశంకర్ సారు గారి ఆశయాలు, విలువలు, నిబద్ధత నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని, తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223